ANDHRA BHOOMI Regd. No. B.889-6.
HYDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఉదయం *

పంపుటి: 16 సంచిక 126 * సికిందరాబాద్ 7-2-1976 శనివారం * 6 పేజీలు 25 పైసలు

కోరాడి ప్రజలు విశ్వసించే
ఆప్టికల్ ప్యాలెస్
• అత్యంత అధునాతన కాంటాక్ట్ లెన్స్
• వ్యక్తిగత శ్రద్ధ
• మీనోకా కాంటాక్ట్ కంట్రోల్ క్లినిక్
• కంటి వివిధాలకే ఉచిత నేత్ర పరీక్ష
• అధునాతన ఫ్రేములు మరియు గ్లాస్ గ్లాసులు
ఫోన్ నెం: 42506 గ్రామం: "OPTICIANS"
అబిడ్స్ రోడ్, హైదరాబాద్ ఆం.ప్ర.
Khan & Sons

అధునాతన మాటింగులు
మరియు వర్కింగులలో
అత్యవసరంగా సంప్రదించండి.
అంగా పీరాలు మరియు ప్రెస్ మెటీరియల్
ఛోటాయ్ ప్రింటింగ్ కంపెనీ
గాంధీ హాస్పిటల్ ఎదుట, సికింద్రాబాద్, హైదరాబాద్
ఫోన్: 17482

చక్కెర, జనుము, జవుళి పరిశ్రమలను ప్రభుత్వం చేపట్టే ప్రసక్తి లేదు

ఖర్చు దుర్భరంగా ఉండగలదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

అహారధాన్యాల టోకువ్యాపారం నిర్వహించే యోచనకూడా లేదని వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్నీ, చక్కెర, జనుము, జవుళి పరిశ్రమలను జాతీయం చేయాలంటే దాలాభదనం అవసరం కాబట్టి ప్రభుత్వం ఈ పర్యాలు గా కొనసే ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి వెంగళరావు నేడు విధాన సభలో స్పష్టం చేశారు.

ఈ పరిశ్రమలను జాతీయంచేయాలని కేంద్రానికి పి పా దు చేయాలన్న ఒక అనధికార తీర్మానంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి జోక్యంచేసుకొని కేంద్రానికి పి పా దు చేస్తామంటే అందుకు అభ్యంతరం లేదన్నారు.

మందపాటి నాగిరెడ్డి ప్రతిపాదించిన ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ పి. వి. రావు, పి. వి. నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఈ తీర్మానంపై చర్చ ఇంకా పూర్తి కాకముందే వర్షాకాలపు సమావేశానికి వాయిదా పడింది.

ప్రధానితో హంగేరి మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)
ఉపరి వేళాంపద్ధ అర్థిక, పారిశ్రామిక సహకారం విస్తరణ. ఇతోధికంగా దాతీయ వర్తకాలు పెంచడం కొరకు ద్వైపాక్షిక చర్చల విషయమై భారత, హంగేరి మధ్య జరిగిన చర్చలు నేడిక్కడ ముగిశాయి.

హంగేరి విదేశాంగ మంత్రి ప్రిగియస్ నాలా నేడు ప్రధాని శ్రీమతి గాంధీతోను, విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ తోను విడివిడిగా చర్చలు జరిపారు. ఆదివారం ఇద్దరికలు వారిలో మాట్లాడుతూ అయన. ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై, ద్వైపాక్షిక సంబంధాలపై ఈ ఉభయ పక్షాలు పరస్పర అభిప్రాయాలతో అవగాహన చెప్పారు.

అర్థిక, వాణిజ్య రంగాలలో పరస్పర సహకారం ప్రతిపాదనలకు సమగ్రమైన అభివృద్ధికి దారితీయగలదు. హంగేరి నేడు అంగీకరించాయి.

హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో వచ్చే ఏప్రిల్‌లో జరుగనున్న సంయుక్త కమిషన్ సమావేశంలో ఈ విషయాలు చర్చించాలని, హంగేరి విదేశాంగమంత్రి ప్రిగియస్, భారతీయ అధికారులతో జరిపిన చర్చలలో నిర్ణయించారు.

బిక్షుక గృహాలు ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్రంలో బిక్షాటనంపై నిషేధం

కేంద్ర సహాయం కోరుతున్నట్టు అసెంబ్లీలో వెంగళరావు వెలడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 6

రాష్ట్రంలో బిక్షుకులు పి పే ది ం చే నివారణం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. బిక్షుక గృహాలను నిర్మించిన అనంతరమే బిక్షుకులను నిషేధించడానికి తగు చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా కేంద్రం సహాయాన్ని కోరుతారు.

నేడు విధాన సభలో శ్రీ పి.యి. ఆర్ మనుక (కాం) చేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావు సమాధానమిస్తూ పైవిషయాన్ని తెలిపారు.

అనంతరం ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో ఎన్ని వేలమంది బిక్షుకులున్నారు అంటూ అని వారిలో నిజంగా ఎంతమంది కష్టం కోసం బిక్షమెత్తుతున్నారు. బిక్షుకుల కొరకు ప్రభుత్వం బిక్షుక గృహాలను ఏర్పరచిన పిదప వారిలో బిక్షాటన చేసే అర్హులకు మాత్రమే పునరావాసాన్ని కల్పిస్తున్నారని సమాధానమిచ్చారు.

బిక్షుక గృహాలలో మౌలికమైన వసతులను మెరుగుపరచే చర్యలు తీసుకుంటారా అని అడిగినందుకు బిక్షుకులకు ఎన్ని వేలమంది వసతి సౌకర్యాలు కల్పించగలరు అని ప్రశ్నించగా సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియచేశారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు మంజూరైనవి పరిపూర్ణమైన మంత్రి వర్గం నిర్ణయం ప్రకారం 1977 ఆగస్టు వరకు పూర్తి అవుతుందని శ్రీ నాగిరెడ్డి (కమ్యూ) కి ముఖ్యమంత్రి శ్రీ పోరాం మంత్రి శ్రీ జల్లాయ్యగారయుడు తెలిపారు.

ఈ పథకం పూర్తి చేయడానికి ఎక్కువ కాలం అవుతుందనడానికి గల కారణాలను వివరించమని మంత్రి ఎదిరి సాంకేతిక విషయాలకై ఎదేశీమారక ద్రవ్యాన్ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం, విద్యుత్ కొరత, సిమెంటు ఉత్పత్తి పెంచి సరఫరా చేయడంలో కొరతలతో కంట్రాక్టర్లు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలిపారు.

అనంతరం ప్రశ్నలకు సమాధానమిస్తూ 1972లో చేపట్టిన ఈ పథకం మొత్తం ఖర్చు 12 కోట్ల 30 లక్షల రూపాయలని దీనిలో ఇప్పటివరకు 4 కోట్ల 21 లక్షలు ఖర్చు చేశామని ఈ పథకంద్వారా నగర పరిధి అవసరాలు పూర్తి కావడం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రశ్నకు సమాధానమిచ్చారు. మంత్రి తెలిపారు.

అనంతరం ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో ఎన్ని వేలమంది బిక్షుకులున్నారు అంటూ అని వారిలో నిజంగా ఎంతమంది కష్టం కోసం బిక్షమెత్తుతున్నారు. బిక్షుకుల కొరకు ప్రభుత్వం బిక్షుక గృహాలను ఏర్పరచిన పిదప వారిలో బిక్షాటన చేసే అర్హులకు మాత్రమే పునరావాసాన్ని కల్పిస్తున్నారని సమాధానమిచ్చారు.

బిక్షుక గృహాలలో మౌలికమైన వసతులను మెరుగుపరచే చర్యలు తీసుకుంటారా అని అడిగినందుకు బిక్షుకులకు ఎన్ని వేలమంది వసతి సౌకర్యాలు కల్పించగలరు అని ప్రశ్నించగా సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియచేశారు.

ఈ పథకం పూర్తి అయినప్పుడు బిక్షుకులు అవసరమైన వారికి మాత్రం సౌకర్యాలు కల్పించడానికి మార్గం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వెంకటరావు చెప్పారు.

జయప్రకాశ్‌కు శస్త్ర చికిత్స

బొంబాయి, ఫిబ్రవరి 6 (సమాచార్)

శ్రీ జయప్రకాశ్ నారాయణకు కిడ్నీకు మూత్రపిండాలకు మధ్యలోనూ అపస్మారంగా ఆపరేషన్ చేసినట్టు వెల్లడి అయింది. ఈ శస్త్ర చికిత్సను ప్రముఖ సర్జన్ డాక్టర్ కాంతిలాల్ షా నేతృత్వంలో నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను మూత్ర పిండాల మార్పిడిలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన డాక్టర్ ఓర్టిక్‌లోర్ (జెనోర్) పర్యవేక్షణలో చేసినట్టుకూడా ఆయన చెప్పారు.

దెబ్బలు చేసిన వేలు

(కరీంనగర్, ఫిబ్రవరి 6 (సమాచార్)

వైద్యం అవసరాలకే అతిరేకం కూడా అమ్రగ్రహంగా పరిణమిస్తుంటుంది. దీనికి ఉదాహరణగా ఇక్కడి ఒక సంఘటన జరిగింది.

ఇక్కడి నగరపాలక అసోసియేషన్ కార్మికుడు బదేళ్ళ క్రితం ఒక ఇంబేక్టస్ పిడినుండి గాలిపటం ఎగురవేస్తూ పడిపోయాడు. దాంతో అతనికి గాయమైంది. మూడవ రోజుకు. ఎడమ రొమ్ముపై ఆతనికి మొదట్లో రాత్రి లాటీలతో కొట్టారు. దాని భరించలేక నడవమని కోరడం పెరగింది. కేకలు పెట్టాడు. ఆ కేకలు కూడా ఆశ్చర్యపడ్డాడు. మూగవాడుకదా అనుకున్న మిత్రులు ఆతనిని పరీక్షించి ఎక్స్‌రే తీయించారు. అతనికి ఎముక విరిగి పక్కటెముకలు పగిలి పోయాయని తెలిపారు.

పన్ను హెచ్చింపుద్వారా ఆస్తివిస్తరణపై అదుపు

మంత్రి రఘురామయ్య ప్రకటన

మార్కాపురం, ఫిబ్రవరి 6 (సమాచార్)

పట్టణాలు, నగరాలలో ఒకే తరహా పన్ను ఇక్కడ కలిగి ఉండడం భారమని అనిపించలేదని రాష్ట్రప్రభుత్వం అభిప్రాయపడుతోంది. పన్ను పెంచేటు కేంద్రం చూస్తుందని కేంద్ర గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు పార్లమెంటులో తెలిపారు.

పట్టణాలలో జీవనప్రమాణాలపై పరిశీలించి పట్టణాలలో పన్ను రాబడిని తగిన పన్నులు మరియు పన్నుల పెంపు మార్గాలను అరికట్టే విధంగా పన్నుల పెంపుదల కేంద్రం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

నాగపూర్‌లో ఒక సంవత్సరానికి ఒక వరుసలో రెండువందల ఇళ్ళు ఉన్నాయి. పట్టణంపల్ల అతనికి పన్ను ఇబ్బంది ఏమీలేదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. కె. సి. పాండే అన్నారు.

పట్టణాలలో జీవనప్రమాణాలపై పరిశీలించి పట్టణాలలో పన్ను రాబడిని తగిన పన్నులు మరియు పన్నుల పెంపు మార్గాలను అరికట్టే విధంగా పన్నుల పెంపుదల కేంద్రం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. తూనవ రణలను నెలకు కమిటీకి సంపాలని శ్రీ. ఎస్. కె. పట్నాయక్ శ్రీ పాండ్యోతిలింగేశ్వర చేసిన సూచనను పరిశీలిస్తోంది.

వర్కింగ్ జర్నలిస్టులకు వేజ్‌బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

వర్కింగ్ జర్నలిస్టులకు మూడవ వేతన సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నేడు నియమించింది. పదిగురు సభ్యులతో ఈ సంఘానికి న్యాయమూర్తి శ్రీ పి.ఎన్. హక్సర్ అధ్యక్షుడు. వేతనసంఘంలో పాత్రికేయ సంఘాలు సమాఖ్య (ఐ.ఎన్.యు.జె) కు ప్రాతినిధ్యంలభించింది. జాతీయ పత్రికా దినపత్రికల సంఘానికి ప్రాతినిధ్యం ఇచ్చి సమస్యను ప్రభుత్వం తొలిపెట్టింది.

పత్రికారంగంలోనూ సమాఖ్య తరఫున సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. కొల్లి, ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎ. రామయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్ ఇంగిలా, అసోసియేట్ జనరల్ సెక్రటరీ డి.ఎస్. తర్వేజా, ఇండోర్ నుండి సీనియర్ పత్రికారచయిత శ్రీ నరేంద్ర తివారీ వేతనసంఘ సభ్యులుగా ఉంటారు. వీరికి కార్యదర్శిగా సభ్యులుగా ఐ.ఎ.ఎస్. టి.యు.పి. రాయుడు శ్రీ వి. పి. మిశ్ర, సమాచారశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. సి. పరీక్షా సభ్యులుగా ఉంటారు. శ్రీ దత్ ప్రభుత్వం కరికాలోని కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంబంధాల ప్రతిపాదనలకు వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలు నిర్ణయించడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

వేతన సంఘంలో ఐ. ఎన్. ఎస్. ఎ. ఐ. ఎన్. యు. జె. లకు చోటు కల్పించడం ఇవ్వాలని సమాఖ్య కోరినప్పుడు, కేంద్ర సంఘాల సభ్యత్వ వివరాల పరిశీలనకు ప్రభుత్వ మాజీ శ్రీ ఎ. కె. మిత్రా అధ్యక్షతన ఒక ఏకసభ్య కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ నివేదిక ప్రకారం 1974 డిసెంబర్ నాటికి ఐ. ఎన్. ఎస్. ఎ. సభ్యత్వం 2950 కాగా ఎన్. యు. జె. సభ్యుల సంఖ్య 1198 గా తేలినట్టు ప్రభుత్వం నేడు పార్లమెంటులో వివరించింది. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ లలో తప్ప మిగిన అన్ని రాష్ట్రాలలో ఐ. ఎన్. ఎస్. ఎ. కే ఎక్కువ సభ్యులు ఉన్నారు. ఢిల్లీలో తప్ప ఎన్. యు. జె. కు ఇంచుమించు ఆసలేక్కడా స్థానమేలేదని అధికారులు పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్షకు హాజరీ మాఫీ ఫీజు చెల్లింపు గడువు

హైదరాబాద్ ఫిబ్రవరి 6.

వచ్చే సెప్టెంబరులో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షకు ప్రైవేటుగా హాజరు కాదలచుకున్న విద్యార్థులు తమ పరీక్షా ఫీజులు (నంద రూపాయలు) మార్చి 30 లోగా మినహా రుసుంతోనూ, ఏప్రిల్ 7 లోగా 5 రూపాయలు, 14 లోగా 10 రూపాయలు 21 లోగా 15 రూపాయలు పెనాల్టీ కోసం చెల్లించ వచ్చు.

ఈ నిర్ణీత వ్యవధులు దాటిన తర్వాత వచ్చే దరఖాస్తులను స్వీకరించడం జరగదు.

గ్వాటిమాలా భూకంపంలో మృతుల సంఖ్య 6000

జెనీవా, ఫిబ్రవరి 6 (ఎ.పి)

గ్వాటిమాలా భూకంపంలో మృతుల సంఖ్య దాదాపు ఆరువేలు ఉండవచ్చని, వీళ్ళుకాక మరో 40 వేల మంది క్షతగాత్రులయ్యారని బాధితులకు సహాయక సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

సమీకరణ మొత్తం 17 విమానాల పనోయిలో దేశంలోని అన్ని ప్రాంతాలలో సహాయకార్యక్రమ ప్రారంభించింది.

కొన్ని నగరాలు నేలమట్టం

గ్వాటిమాలా పొడుగున ఉన్న యుద్ధ ఇండస్ట్రీస్, అక్కడి దేశాలు భూకంపం తాకిడి తగిలింది. కాని, అక్కడి పరిస్థితుల వివరాలు తెలియడంలేదు.

భూకంప ప్రభావానికి గురైన ప్రాంతాల పరిశీలనకు వచ్చిన ప్రాంతం పరిశీలకుడు పనామా కాలువ ప్రాంతం నుంచి హెలికాప్టర్‌లో ఒక్క ఆ దీ శ, గ్వాటిమాలా నగరానికి ఉత్తర. పశ్చిమ ప్రాంతాలు బాగా దెబ్బతిన్నట్టు కనుగొన్నట్టు యునైటెడ్ స్టేట్స్ రాయబారి కార్యాలయం తెలిపింది.

32 వేల జనాభా గల జో యా ప్ పట్టణం మొత్తానికి పెద్ద నగరాలు పూర్తిగా నేలమట్టమయాయి. ఈ పరిశీలనలు పల్లె తెలుస్తున్నది.

18 వేల జనాభాగల కోమలాపా, 12 వేల జనాభాగల ప్రోగ్రెసో 5 వేల జనాభా గల జిగోపా పట్టణాలు, పెక్కుచిన్న పట్టణాలు నేలమట్టమయాయని అత్యవసర సంఘం తెలిపింది.

15 లక్షల జనాభాన్న గ్వాటిమాలా నగరంలో కనీసం సగం ప్రాంతాలు కూడా దెబ్బతిన్నాయి. నందరికంటే ఎక్కువ మరణించారు.

పిఫుల్లోనే వంటలు

అంపిరోయిన కర్ణక నివాసిత పరిశీలించిన సంఘటనలలోనూ వాటికున్న నాడు. కనుంతోడత్తకోవడానికి అక్కడే పిమ్మట్లనే కూలిపోయినట్టు కుటుంబాలు, చెక్కుచెదరకుండా నిప్పుతాకి నేడు వంటలు వండుకుంటున్నారు.

పార్వతీపురం కేసులో వాదనలు ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)
విశాఖపట్నం, ఫిబ్రవరి 6

పార్వతీపురం సంఘటనలో బాధితులు నిన్న ఇక్కడి రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ సి. హెచ్. వి. రావు ముందు వాదనలు ప్రారంభమయ్యాయి.

ఈ కేసులో నిందితులుగా 61 మంది నిందితులు ఇ ఆరోపణలు తీర్చిన ఆర్థిక పోలీస్ ప్రాసిక్యూటర్ శ్రీ కె.వి. తిరుపతిరావు తమ వాదనలు ప్రారంభించారు.

9న వి.బి. రాజు నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (సమాచార్)

అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ వి.బి. రాజు ఈనెల 9న హైదరాబాద్ వస్తున్నారు. అయన ఇక్కడ రెండు రోజులుంటారు.

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

పార్లమెంటు ఉభయసభలు నేడు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

గతనెల 5న సోమవారం ప్రారంభమైన ప్రస్తుత సమావేశాలలో మొత్తంమీద లోక్‌సభ 22 పార్టు, రాజ్యసభ 19 పార్టు సమావేశమయ్యాయి.

సంవత్సరాంతంలో జరిగే మొదటి సమావేశాలలో సాధారణంగా ఎ ప్రసంగ ప్రసంగాలుంటాయి. కాని ఈసారి అలా జరగలేదు. ఇటీవలగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఇదే ప్రథమం.

ఈసమావేశాలలో మొత్తం 69 బిల్లులు పార్లమెంటు ఆమోదించింది. వీటిలో కొన్ని, తొలగిన రాష్ట్రపతి పాలనకు సైనికుల అనేకం వీటిలో ఉన్నాయి.

వాతావరణం

[illegible]

హత్య, దోపిడీ కేసులో కాలేజీ విద్యార్థి అరెస్టు

పిఠాపురం, ఫిబ్రవరి 6 (సమాచార్)

బరంపురం పట్టణ పోలీసులలో నిందితులైన ఇద్దరిని పోలీసులు నిన్న ఇక్కడి అరెస్టుచేశారు.

గత బుధవారంనాడు బరంపురానికి చెందిన శ్రీ బి.వి. గుప్తా అనే ఒక వ్యక్తి ఇంట్లోకి చొ[illegible] అయిన గాడి చేసి బి.వి. గుప్తామీ హత్యచేసి అతని [illegible] కొట్టి గాయపరచి 25 వేలరూపాయల సొమ్ము దోచేసి అంగాడు చేశారు. పోలీసు వారి పోలీసులు వారిలో ఇద్దరిని నిన్న ఇక్కడ అరెస్టు చేశామని పోలీసు అధికారి తెలియజేశారు.

అరెస్టయిన ఇద్దరు నిందితులలో ఒక వ్యక్తి 28 ఏళ్ల యువకుడు. అతనిపేరు [illegible] కాలేజీలో [illegible] చదువుతున్న విద్యార్థి పేరు బాలకృష్ణారావు అని అయితే మరో వ్యక్తి 30 ఏళ్ల యువకుడు. పేరు మాయమయ్యాడట.

ఈ నిందితులిద్దరూ నిన్న ఇక్కడ ఒక కంసాలికి తాము అమ్మకానికి తెచ్చిన నగలను అమ్మాలనుకుంటూ పోలీసులు అరెస్టుచేశారు.

THE ANDHRA BANK LTD

అత్యుత్తమంగా అధికసేవ చేయుటకు
ఆంధ్రా బ్యాంక్
తమ 409వ బ్రాంచిని
7-2-1976న తేదీన తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో ప్రారంభిస్తున్నారని తెల్పుటకు సంతోషిస్తున్నారు!
శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు ఎం.ఎల్.ఏ
ప్రారంభోత్సవం చేస్తారు!

410వ బ్రాంచిని
7-2-1976న తేదీన మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్లలో
ప్రారంభిస్తున్నారని తెల్పుటకు సంతోషిస్తున్నారు!
శ్రీ పి. అయ్యప్ప గారు ఎం.ఎల్.ఏ
ప్రారంభోత్సవం చేస్తారు!

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ అండ్ హెడ్ ఆఫీస్, హైదరాబాద్-500001.
చైర్మన్: కె. కె. నారాయణ్

పంచాంగం

శనివారం-ఫిబ్రవరి 7

స్వస్తిశ్రీ దాంద్రమానరాక్షసనామ సంవత్సర మాఘ శుక్ల సప్తమి. రాత్రి గం. 2.27 నిముల వరకు తదుపరి అష్టమి. అశ్వని మధ్యాహ్నం గం. 3.38 నిముల వరకు తర్వాత భరణి. వర్జ్యం ఉదయం గం. 11.07 నిముల నుండి గం. 12.55 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉద్యమము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్నం సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగం:- పెండి బంగారములు స్థిరాస్తులు, షేర్లు ధర హెచ్చును. నూనెలు, నూనెగింజలు, వస్త్ర జనపనార యిత్తడములు నుండును.

ఆంధ్రభూమి

శనివారం, ఫిబ్రవరి 7

ఎం. పి. ఎల్. ఏకు పరిగణన

అంగోలాలో ఎం. పి. ఎల్. ఏ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించినట్లు శుక్రవారం నాడు విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ లోక్ సభలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు:- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షుడు ఆగస్టినో నెటోకు పంపిన ఒక సందేశంలో "ఉభయ దేశాల ప్రజలమధ్య చిరకాలంగా వస్తున్న స్నేహ సంబంధాలను దృఢతరం చేసుకోవడం ద్వారా ప్రపంచంలో న్యాయమైన, శాంతియుతమైన వ్యవస్థ నెలకొనడానికి దోహదం చేద్దాము" అని పేర్కొన్నట్లు శ్రీచవాన్ తెలిపారు:- అంగోలాలో గత్యంతరం త్వరలోనే నిలిచి పోగలదని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భారతప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సి. పి. ఐ. సభ్యుడు శ్రీఎస్.ఎం. బెనర్జీ పేర్కొన్నట్లు సాహసోపేతమైనదనే అనాలి:- ఎం. పి. ఎల్.ఏ. అంగోలా స్వాతంత్ర్యానికి పోరాటంసాగిస్తున్న జాతీయోద్యమ సంఘటన:- ఎఫ్.ఎన్.ఎల్.ఎ, యూనిటా అంగోలాలోని ఇతరరాజకీయ పక్షాలు:- కాని ఎం.పి.ఎల్. ఏకే బలం ఎక్కువ:- రష్యా క్యూబా ఎం. పి. ఎల్. ఏను సమర్థించి, ఆయుధ తదితర సహాయం అందజేసినంతమాత్రాన అది కమ్యూనిస్టు పక్షమని కాని, అంగోలా కమ్యూనిస్టు దేశంగా మారిపోతుందని కాని అనుకోవలసిన పనిలేదు:- చైనీస్ సహాయం మొజాంబిక్‌ను కమ్యూనిస్టుదేశంగా మార్చగలిగిందా:- అయినా అమెరికా తదితర దేశాలు అలాగే భావిస్తున్నాయి:— అందుకే అవతలి పక్షాలకు సహాయం అందజేస్తున్నాయి. అమెరికా విదేశాంగ కార్యదర్శి డాక్టర్ కిస్సింజర్ ఈ మధ్య మాస్కో వెళ్ళినప్పుడు అంగోలాకుసహాయం ఆపించడానికి విఫల ప్రయత్నం చేశారు:- ఎఫ్. ఎల్. ఎన్. ఎ యూనిటాలకు సహాయం పెంచడానికి ఆయన చేసిన ప్రయత్నాలుకూడా కాంగ్రెస్ (పార్లమెంట్)కు లీసి రానందున విఫలమైనాయి:- అంగోలాలోని కమ్యూనిస్టేతర జాతీయవాదులకు అమెరికా తెరమరుగు వ్యయంగోనుండి రహస్యంగా సహాయం చేయరాదని కాంగ్రెస్ డిసెంబర్ లో నిషేధం విధించినదే:- దానితో అంగోలాలో జోక్యం చేసుకున్న దక్షిణాఫ్రికా ధైర్యంకూడా సన్నగిల్లినదే:- దీనితో విధంగా ఈ ఇరకాటపు పరిస్థితిలో నుండి గౌరవంగా బయటపడటానికి మార్గాలు వెదకసాగింది.

ఆఫ్రికా సమైక్యతాసంస్థ అంగోలా సమస్యపై అటు సగం ఇటుసగం చీలిపోవడంతో దక్షిణాఫ్రికాకు మళ్లీ కొంత ధైర్యం చేకూరినట్లు తోస్తున్నది:- రక్షణచర్యగా సవరించి సైనిక జోక్యాన్ని ఆఖరుప్రయత్నంగా తీవ్రతరం చేయాలని యోచిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి:- కాని ఈ చర్యలేవీ ఎం. పి. ఎల్.ఏ. సైన్యాన్ని పూర్తిగా దెబ్బతీయలేక పోయాయని స్పష్టమవుతూనే ఉన్నది:- లువాండా సమావేశంలో ఎం. పి. ఎల్. ఏ. ప్రతినిధి వెల్లడించిన ఆత్మవిశ్వాసం (బెజ్నేవ్ మద్దతుతో) మరింత దృఢమైనదే:- ఇప్పుడంతా ఎం. పి. ఎల్. ఏకు సైనిక విమానాలుకూడా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నది. క్యూబన్లు ఆ విమానాలను నడపడానికిముందుకువచ్చారు. ఇదివరకే అంతర్యుద్ధంలో పైచేయిగా ఉన్న ఎం. పి. ఎల్. ఏకు విజయంతథ్యమని ఈ కొత్త పరిణామాలవల్ల ధ్రువపడిపోయింది:- అందుకు సమైక్య అంగోలా పునర్నిర్మాణంలో ఎఫ్.ఎన్. ఎల్.ఎ,యూనిటాలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాయంటూ ఆఫ్రికాసమైక్యతా సంస్థ అధ్యక్షుడు ఈదిఅమీన్ పంపిన సందేశాన్ని ఎం. పి. ఎల్.ఏ. అధ్యక్షుడు డాక్టర్ నెటో ఖాతరుచేయలేదు:- అడ్డిస్ అబాబా సమావేశం అనంతరం కొన్ని ఇతర ఆఫ్రికన్ రాజ్యాలుకూడా ఇలాటి సూచన లేచేశాయి:- కాని ఇప్పుడు ఒకరి సహకారాన్ని అర్థించవలసిస్థితిలో ఎం.పి.ఎల్.ఏ లేదు:- పోరాటంలో గెలవ గలిగిన సత్తా దానికుందే:- మరోపరిణామం కూడా వారి ఈ వైఖరికి దోహదంచేసింది:- అడ్డిస్ అబాబాలో చెరిసగంగా చీలి ఉన్న ఆఫ్రికాదేశాలలోనుండి ఇథియోపియా,సిర్రాలియోన్ టోగో ఇప్పుడు ఎం.పి.ఎల్. ఏకు మద్దతునుప్రకటించినవి. దీనితో ఆఫ్రికా దేశాలలో మెజారిటీ మద్దతు దానికి లభిస్తున్నది:- మన ప్రభుత్వం కూడా దానికిపరిగణన నివ్వడానికి ఈ అంశమేదోహదం చేసి ఉండవచ్చు:- శ్రీచవాన్ ప్రకటనలో పేర్కొన్నట్లు దక్షిణాఫ్రికా జోక్యాన్ని ప్రతిఘటించి, అంగోలా స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడగలిగినది ఎం. పి. ఎల్. ఏ. ఒక్కటే నన్నదరలోకూడా సందేహం లేదు.

670 మైళ్ళ కోస్తారోడ్డు నిర్మాణానికి పథకం

ఆరునెలల్లో అంచనాలు నివేదిక సిద్ధంకానున్నట్టు మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6

నెల్లూరు జిల్లాలోని తడినుండి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వరకు 670 మైళ్ళ కోస్తారోడ్డు నిర్మాణానికి ప్రాథమిక నివేదిక ఆరునెలలో అందుబాటులో తయారవుతాయని నేడు విధానసభలో పి.డబ్ల్యు.డి. కార్యమంత్రి శ్రీ సి. హెచ్. చెంకటరావు తెలిపారు.

శ్రీ పి. శ్రీకృష్ణ (కమ్యూ) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన దాదాపు వందకోట్ల రూపాయలు ఈ పథకానికి అవసరం కావచ్చని దీనికి నిధులను సమకూర్చవలసి ఉంటుందని, లభించే నిధులనుబట్టి ఈ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించ వచ్చని అన్నారు. మత్స్య పరిశ్రమ, రక్షణ, మిడతల్యుడి. వంటి శాఖల పరస్పర సహకారం ఈ రోడ్డు నిర్మాణానికి అవసరం అని మంత్రి వివరించారు.

జాతీయ రవాణా పర్మిట్లు

రవాణా మంత్రి శ్రీ చొక్కారావు శ్రీ యు. ఎ. సూర్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ దక్షిణ రాష్ట్రాల మధ్య పరస్పర రవాణా ఒప్పందం క్రింద 20 బూరిట్లు టాక్సీలకు పర్మిట్లు ఇచ్చినట్టు చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎమ్. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయనజవాబిస్తూ రాష్ట్రానికి 250 జాతీయస్థాయి రవాణా పర్మిట్లను కేటాయించారనీ, ఈ కోటా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందనీ మార్చిలోగా ఈ కేటాయింపు మేరకు లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

కేంద్రం ఆదేశాల ప్రకారం ఈ కోటాలో 50 శాతం ఇదివరలోనే జాతీయ స్థాయి పర్మిట్లు ఉన్నవారికీ, 25 శాతం ప్రయత్నం రాష్ట్రస్థాయి పర్మిట్లు మాత్రమే ఉండే జాతీయస్థాయి రవాణాకి ప్రయత్నిస్తున్న వారికి కేటాయిస్తామని శ్రీ చొక్కారావు చెప్పారు.

మిగతా 25 శాతం రవాణా సహకార సంఘాలకు, స్వయం ఉపాధిపథకాలు నిర్వహించే గ్రామీణులకు స్వయంగా జాతీయ నడుపుకొనే డ్రైవర్లకు కేటాయించడం జరుగుతుందని ఆయనచెప్పారు.

శ్రీ [illegible] అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ గత సంవత్సరం ఫిబ్రవరి మండి ఆలోరిజంలో డ్రైవర్లతో సహా నలుగురిని తీసుకొని వెళ్ళడానికి అనుమతియివడం జరిగిందనీ, ముందు ముందు నగరంలో టాక్సీకార్లు వివిధ స్టేజీల దగ్గర ఆగుతూ ప్రయాణీకులను తీసుకొనివెళ్ళే "స్టేజ్ క్యారేజ్" జాతి పథకాలకి పర్మిట్లు ఇవ్వాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నదనీ ఆయన చెప్పారు.

సూపర్ థర్మల్ కేంద్రాలు

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రామారావు నేడు పలలో శ్రీ ఎన్. శ్రీరాములు రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ సూపర్ థర్మల్ కేంద్రాలకి 210 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే 5 యూనిట్లు పెట్టుటకు సూపర్ థర్మల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన లేఖ పంపిందని తెలియ జేశారు.

మొదటిప్రతిపాదన 1974 లోనే పంపామనీ, తిరిగి 1975లో వాటినిగురించి కేంద్రానికి విజ్ఞప్తులు పంపామనీ ఆయన చెప్పారు.

రామగుండంలో సూపర్ థర్మల్ కేంద్రానికి 825 కోట్లు మంగూరులో సూపర్ థర్మల్ కేంద్రానికి 299 కోట్లు ఖర్చవుతుందనీ ఆయన చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తున్నదనీ, ఆ పరిశీలనలు ఏ స్థాయికి వచ్చాయో రాష్ట్ర ప్రభుత్వం గమనిస్తూనే ఉందనీ ఆయన చెప్పారు.

న్యాయమూర్తుల ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధికి బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధికి అవకాశం కల్పించే రెండుబిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్‌సభకు సమర్పించారు.

గత సంవత్సరం మే నెలలో సభకు సమర్పించి, పరిశీలనలో ఉన్న రెండు బిల్లులను మంత్రి ఉపసంహరించుకొని వాటిస్థానే ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు.

న్యాయమూర్తులకు కుటుంబ పెన్షన్, గ్రాట్యుయిటీ, ఫ్రీలేకుండా గృహవసతి, వాహన సౌకర్యం, రిటైర్ మెంటు అయిన తర్వాత పెన్షన్, వైద్య సౌకర్యాలు కల్పించడానికి ఈ బిల్లులు ప్రవేశపెట్టారు.

పోలీసులకు ఉషా సంస్థ బహుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6

గత జనవరి 2న బాలానగర్‌లోని ఉషా టైర్ మిల్లులో ఫ్యాక్టరీ కాపలాదారుని హత్యచేసి 60వేల రూపాయల నగదును దోచిపెట్టిన కేసుపై పోలీసులు సమర్థవంతంగా అన్వేషణ జరిపి ఇద్దరినిఅరెస్టు చేసి పోలీసుకేసిన నగదులో కొంత భాగం తిరిగి స్వాధీనం చేసుకున్న సందర్భంగా మిల్లుయాజమాన్యం అన్వేషణలో పాల్గొన్న పోలీసులకు 4వేల రూపాయలబహుమతిని ప్రకటించింది.

బహుమతిగా ప్రకటించిన 4వేలరూపాయలను పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు అందజేసినట్లు మిల్లుజెనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియచేసింది.

బోధన, బాస్వాడ గీత పనివారల వేతనాల హెచ్చింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 6

బోధన్, బాస్వాడా తాలూకాలకు చెందిన గీత పారిశ్రామిక కార్మికుల గ్రామపుం మేనేజింగ్ డైరెక్టర్ల మధ్య ఇటీవల బోధన్‌లో జరిగినసంయుక్త సమావేశంలో గీత పారిశ్రామిక కార్మికుల వేతనాలను 1975 ఆగస్టు నుండి హెచ్చించడానికి ఒప్పందం జరిగింది. శ్రీ పి. రాజాగౌడ్ అధ్యక్షత వహించారు.

ముత్తోబిర్ తరఫున శ్రీయుతులు జి. లింగం, కొత్త గోపిందుసేట్; కార్మికుల తరఫున శ్రీ చందూర్ సాయాగౌడ్, శ్రీ రాజానిపేట రామాగౌడు, శ్రీ టాసకలాపూ లింగయ్యగౌడు పై ఒప్పందంపై హస్తాక్షరాలు చేశారు.

నిర్ణయించిన వేతనాలు:- కాడి కార్మికుని నెలజీతము 270 రూపాయలు ఒకటవ తరగతి, రెండవ తరగతి, మూడవ తరగతి గీత కార్మికుని నెలజీతము వరుసగా 240/-, 215/-, 175/- రూపాయలు.

కర్నూలు జిల్లాలో ఆరేళ్ల బాలిక హత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

కర్నూలు జిల్లా దామకాలువ సమీపంలో ఆదు సంవత్సరాల బాలిక వెంకట లక్ష్మమ్మ మృత దేహాన్ని కనుగొన్నారు. ఈ నెల 2వ తేదీ నుండి ఈ బాలిక కన్పించడంలేదు. 80 రూపాయల విలువ చేసే అమె వెండి కడియాలు అపహరించి ఈహత్యకుపైనహత్యను జరిపారు.

అంగోలాలో ఎం.పి.ఎల్.ఏ ప్రభుత్వానికి పరిగణన

పార్లమెంట్‌లో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

అంగోలాలో ఎం.పి.ఎల్.ఏ. ప్రభుత్వాన్ని మన దేశం గుర్తించినట్లు విదేశాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు పార్లమెంటుఉభయసభలలో ప్రకటించగానే సభ్యులుచప్పట్లుకొట్టి హర్షధ్వానాలుచేశారు.

ప్రధాని ఇందిరాగాంధీ నేడు అంగోలా ప్రెసిడెంట్ అగస్టినోనెటోకు అభినందన సందేశం పంపారని శ్రీ చవాన్ తెలియజేశారు. ఈరెండు దేశాల ప్రభుత్వాలు, ప్రజలమధ్య చిరకాలంగా ఉన్న మైత్రి బంధాలను పటిష్టం చేయడంలోనూ న్యాయమూ, శాంతీ గల ప్రపంచ వ్యవస్థ నిర్మాణానికి సాగించే కృషిలోనూ సహకారం కొనసాగిస్తామని ఈ సందేశంలో ప్రధాని ఇందిరాగాంధీ హామీ ఇచ్చారు.

అంగోలాలో పోరాటాలు, రక్తపాతం త్వరలో అంతమవుతుందన్న ఆశాభావాన్ని చవాన్ వ్యక్తం చేశారు.

ఎం.పి.ఎల్.ఏ. ప్రభుత్వాన్ని గుర్తించడానికి ధైర్యంగా తర్వగైకొన్నందుకు ప్రధాని ఇందిరాగాంధీని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అభినందించారు.

అంగోలా విమోచన ప్రజోద్యమ సంస్థ ఎం. పి. ఎం. ఎల్. ఏ. ప్రభుత్వాన్ని గుర్తించే విషయంలో తొలుత సగం ఆఫ్రికా దేశాలు అనుకూలంగా మిగిలిన సగం వ్యతిరేకంగా ఉన్నాయని ఇథియోపియా, సిర్రాలియోన్, టోగో ప్రభుత్వాలు అతరువాత కొంత కాలానికి లువాండా రాజధానిగా అంగోలాను ఏలుతున్న ఎం.పి.ఎల్.ఏ. ప్రభుత్వాన్నిగుర్తించాయనీ ఈ విధంగా ఆఫ్రికాదేశాలలో 46 దేశాల మద్దతు లభించినందున ఆఫ్రికా ఐక్యతా సంస్థలో మెజారిటీ లభించిందని శ్రీ చవాన్ వివరించారు.

ఇదివరకే ప్రకటించుకున్న విధంగా ఎం.పి.ఎల్.ఏ. ప్రభుత్వం అక్రమదేశాల కూటమిలో చేరుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రధాని సందేశం

ఐదుశతాబ్దాల దుర్భర దాస్యానికి వ్యతిరేకంగా అంగోలా ప్రజలు సాగిస్తున్న వీరపోరాటానికి ఇండియా తన పూర్తిమద్దతు, సహకారాన్ని అందిస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉద్ఘాటించారు

ఎం.పి.ఎల్.ఏ. ప్రభుత్వాన్ని ఇండియా గుర్తించిన సందర్భంలో డాక్టర్ అగస్టినో నెటోకు అమె ఒక శుభసందేశాన్ని పంపుతూఅంగోలాప్రజలపట్ల దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు.

ఎల్లారెడ్డి రైతుల ఊరేగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 6

ఎల్లారెడ్డి తాలూకా రైతు సంఘం ఆధ్వర్యాన 600 మంది రైతులు ఎల్లారెడ్డిలో ఊరేగింపు జరిపి, తహసీల్దారుకు ఒక మెమొరాండం సమర్పించుకొన్నారు.

పట్టాదారు పెంచాలని, 2 ఎకరాలకన్నా తక్కువభూమి ఉన్న రైతుల చిన్న మాఫీ చేయాలని, చెరకు ధర పెంచాలని, పండలు దెబ్బతిన్న ప్రాంతాలకు చెల్లించాలని మెమొరాండంలో కోరారు

రైతు సంఘం నాయకులు శ్రీయుతులు టి. రామకృష్ణా, కే. రాజేశ్వరరావు ఆర్. జి. నారాయణరావు ఊరేగింపునకు నాయకత్వం వహించి, తహసీల్దారుతో మాట్లాడినారు.

కొడిపల్లిలో పశువుల శిబిరం

నర్సాపూర్, ఫిబ్రవరి 6

మెదక్ జిల్లా నర్సాపూర్ సమితిలోగల కొడిపల్లిగ్రామంలో ఇటీవల జరిగిన పశువుల శిబిరానికి హైదరాబాద్‌లోగల తీవ్రతర పశుగణాభివృద్ధి డాక్టర్ వ్యాటీ డెప్యుటీ డైరెక్టర్ ఎమ్.కె. ఖాదిర్ మార్గదర్శకత్వం వహించారు. షాద్‌నగర్, మేడిపల్లి, నర్సాపూర్‌లలోగల పశు సంవర్ధకాధికారులు హాజరయ్యారు.

రైతులకు బాకీలు చెల్లించాలని చక్కెర మిల్లులపై ఒత్తిడి

లోక్‌సభలో షానవాజ్ ఖాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

చెరకు ఉత్పత్తి దార్లకు చక్కెర మిల్లుల యజమాన్యాలు ఇవ్వవలసి ఉన్న బకాయిలను చెల్లించేలా చూడవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం తన వత్తిడిని కొనసాగిస్తుందని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ లోక్ సభలో నేడు హామీ యిచ్చారు.

గత ఏడాది డిసెంబరు నాటికి చెరకు రైతులకు 14 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించవలసి ఉన్నది.

ఉత్పత్తి దార్లకు బకాయిల చెల్లింపు విషయంలో కఠినచర్యలను తీసుకోవలసినదిగా రాష్ట్రాలను కోరినట్లు ఆయన చెప్పారు.

చెరకు ధర చెల్లింపు పక్షం రోజులు దాటినట్లయితే మిల్లు యజమానులు 12 శాతం వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుందని శ్రీ షానవాజ్‌ఖాన్ అన్నారు.

చెరకుధర నిర్ణయంపై జరిగినప్రత్యేక చర్చకు సమాధానమిస్తూ, అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాలు చక్కెర మిల్లుల యాజమాన్యాలను స్వాధీనపరచుకున్నట్లు తెలియజేశారు. ఉత్తరప్రదేశ్‌లో అనేక సంస్థలను సక్రమ నిర్వహణలోపం కారణంగా స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు.

చక్కెరమిల్లు యాజమాన్యాలకు రిజర్వ్ ద్యాంకు పరపతి పరిమితిని 40 కోట్ల మేరకు పెంచినందున, ఈపంటకాలంలో ఉత్పత్తిదార్లు తమ బకాయిలను పొందగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

చెరకుధరను పెంచవలసినదిగా అన్ని పక్షాల సభ్యులుచేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ, ద్రవ్యోల్బణ వైఖరులను అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందువల్ల నన్నే చెరకు కనీసధరను రూపాయి పెంచవలసినదిగా వ్యవసాయధరల కమిషన్ చేసిన సిఫారసును ఆమోదించడం జరగలేదని శ్రీ నవాజ్‌ఖాన్ చెప్పారు.

చెరకు ఉత్పత్తిదార్లకు కావలసిన సామాగ్రుల ధరలను తగ్గించడమే అతనికి నిజంగా సహాయం చేసినట్లు అవుతుందిగాని ద్రవ్యోల్బణం పెంచడంవల్లకాదని ఆయన అన్నారు.

చెరకుధరల విషయమై పార్లమెంటు సభ్యులతో త్వరలో ఒక సమావేశంలో చర్చించడానికి శ్రీ ఖాన్ సంసిద్ధతను వ్యక్తంచేశారు.

సభ్యుల విజ్ఞప్తి

చెరకుకు గిట్టుబాటు ధరనిర్ణయించాలని, చక్కెర పరిశ్రమను వెంటనే జాతీయం చేయాలని, చెరకు, బండసారి, తెల్లం, చెక్కెరకు సమన్యాయమైన రీతిలో ఒక ధరల విధానం రూపొందించాలని నిన్న లోక్‌సభలో జరిగిన చర్చలో పలువురు సభ్యులు గట్టిగా కోరారు.

కుటుంబనియంత్రణ ఆపరేషన్‌కు లాటరీ టిక్కెట్లు బహుమతి

నాసిక్, ఫిబ్రవరి 6 (సమాచార్)

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి నాసిక్ మునిసిపాలిటీ వారి మహారాష్ట్ర లాటరీ టిక్కెట్లను బహుమానంగా ఇస్తుంది.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను ఒరిస్సా సరిహద్దులవరకు నడపాలి యోచన

విధానసభలో మంత్రి వెంకటరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6

హైదరాబాద్ నుండి విశాఖపట్టణం వరకు నడుపుతున్న గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను ఒరిస్సా సరిహద్దులవరకు నడపాలని ఆగ్నేయ రైల్వే వారు కోరినట్లు రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి శ్రీ దమోదర్ వెంకటరావు నేడు విధాన సభలో చెప్పారు.

అన్నిరైళ్ళలోనూ ఎయిర్‌కండిషను పద్ధతిలో బోగీలను రద్దుచేసి జనతాక్లాస్ బోగీలలోనే నడపాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరుతూ నేడు విధానసభలో కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ గమాంగ్ ప్రవేశపెట్టిన అనధికారతీర్మానానికి సభ్యులు మంత్రి కల్పించుకొని మాట్లాడుతూ వివరణ చెప్పారు.

ఈ తీర్మానాన్ని సరిమా అవాణి వోటుతో తిరస్కరించింది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైళ్ళలో రెండవ తరగతి ప్రయాణీకుల సౌకర్యాలు పెంచాలనికోరడం సబబే కాని రైల్వేలకు హెచ్చు ఆదాయాన్ని సంపాదించిపెట్టే ఎయిర్ కండిషన్ పద్ధతులను రద్దుచేయాలనడం సబబు కాదని అన్నారు. దేశాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల సేకరణకై పై తరగతులు ఉండకతప్పదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

ఇకముందు క్రిమినల్ సంహారక మందులను వాడే నిబ్బంది లైసెన్సులను తీసుకోవలసి ఉంటుంది. ఇందుకు సంబంధించి తగు నిబంధనలను క్రిమినల్ సంహారక చట్టంలో చేర్చడానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

బంగ్లాదేశ్‌లో సాగించినహత్యాకాండను కప్పిపుచ్చుకోవడానికి పాక్ యత్నం

న్యూయార్క్, ఫిబ్రవరి 6 (సమాచార్)

పాకిస్తాన్ సైనికులు 1971 యుద్ధంలో బంగ్లాదేశ్‌లో పెక్కుమంది పండితులను మేధావులను వధించిన విషయం నిజం కాదని పాకిస్తాన్ దౌత్య కార్యాలయం సమాచార శాఖాధికారి చేస్తున్న ప్రచారాన్ని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ఖండిస్తూ హతుల పేర్లు ఇతర వివరాలతో సహా సాక్ష్యాధారాలు చూపింది.

ఉపఖండంలోని దేశాల మధ్య సత్సంబంధాల నూతనాధ్యాయం ప్రారంభించడం అవసరమే అయినప్పటికీ వాస్తవాలకు పనిబూని మారేడు కాయచేసి చరిత్రను అబద్ధాలతో నింపివేస్తే సత్సంబంధాలకు రాయబార కార్యాలయం సమాచార శాఖాధికారి సయ్యద్ నూరుద్దీన్ మునాయిడ్ ఇచ్చిన సమాధానంలో అన్నారు.

వాషింగ్టన్ స్టార్ పత్రికలో హెనీ ట్రాన్ పెర్ వ్రాసిన వ్యాసంలో బంగ్లాదేశ్‌లో మేధావుల వధను గురించి చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ, పాకిస్తాన్ రాయబార కార్యాలయం సమాచార సరిదైన పునాది ఏర్పడినది బంగ్లాదేశ్ శాఖాధికారి ఎం.ఏ. ఖిట్ ప్రాసినిమీదట ఇచ్చిన సమాధానంలో శ్రీ నూరుద్దీన్ మునాయిడ్ పేర్కొన్నవిధంగా ఈ హత్యలనుగూర్చి ఏ పండితులు లేనప్పుడు హతులని చెప్పబడుతున్న వ్యక్తుల సంతకాలతో ఆ తేదువారి సంయుక్త ప్రకటన వెలువడినదనీ ఇదే నిరాధారమైన ఆరోపణలనీ ఎం. ఐ. ఖిట్ తన లేఖలో అన్నారు.

బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం అధికారిదీనికిసమాధానమిస్తూ "ప్రజలప్రాపకశక్తి తిరస్కరణలచే నమ్మకంపాకిస్తాన్‌అధికారికిఉంటే ఉండవచ్చు వారుమరచినకూడా పోవచ్చునేమోగానీ మానిన గాయాలను ఆయన తన లేఖద్వారా రేగి రెచ్చగొట్టారు" అని అన్నారు.

నాలుగేళ్ళ గడబాయి బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైనికులు పాల్పడిన నీచకార్యాలను సాగించిన ఘోర హత్యాకాండను ప్రజలు ఇంత త్వరగా మరచిపోలేదు. లేగిన దూళి, కాలం గడవడంలో అణగారి పోయినప్పటికీ అశుభకర దృశ్యాలు అనాటి కంటే స్పష్టంగా నేడు కళ్ళ ముందు ప్రత్యక్షమవుతున్నాయి

"పాకిస్తాన్ సేనలు 1971 లో బంగ్లాదేశ్‌లో సాగించిన కిరాతక చర్యలను గురించి ఇర్వ లిజ్జలు ప్రత్రికలలో రిపోర్టు చేయడం సాంఘిక కాష్ఠపెట్టలు పరికోధించి నిర్ణయ వ్యాసాలలో వ్రాయడంలోటాటు చరిత్రకారులు కూడా దీని చరిత్ర రచించారు.

పాకిస్తాన్ ఎన్ని హాయమాటలుచెప్పినా డాక్టర్ గోవిందదేవ్ డాక్టర్ మనీరుజ్జమాన్ డాక్టర్ జ్యోతిర్మయ గుహాఠాకుర్ ప్రొఫెసర్ మునీర్ చౌదరి, డాక్టర్ ఫజల్‌రబ్బీ, డాక్టర్ ఆలీమ్ షాహిదుల్లా కైసర్, సిరాజుద్దీన్‌హుసేన్, శ్రీమతి సరోజినీదేవి ప్రొఫెసర్ మునీర్ చౌదరి చౌదరి మొదలగు వారు తిరిగి ప్రాణంలో రాలేదు. వీరెవరూ యుద్ధంలో పోరాడుతూగాని ఇతరత్రాగానీ మరణించలేదు ఇలాంటి వారు ఇంకా పెక్కుమంది ఉన్నారు. పథకం ప్రకారం వారిని బుద్ధిపూర్వకంగా క్రూరంగా హత్య చేశారు. ఈ ఘోర హత్యాకాండ సర్వమానవాళిని జోలపెట్టింది. శ్రీ భట్ గార్కి తన దేశస్థుల చర్యలను తలచుకుంటే ఆయన మనస్సు కుంగి కూడా పోతుందేమోననే భయం ఇదన్నీ కాదు మరచి ఇతరులను మరిపింపచేయడానికి ప్రయత్నిస్తున్నారు. గతాన్ని మరచి నైతిక సంబంధాల నూతనాధ్యాయం ప్రారంభించాలని ఎంతకాలమైనప్పటికీ అసత్యపు చరిత్ర ఏనాటికీ మంచి సంబంధాలకు పునాది కాజాలదు.

రాష్ట్రపతి పరిపాలనతో తమిళ ప్రజలకు సంతృప్తి

రాజ్యసభలో ఓంమెహతా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)

తమిళనాడులో రాష్ట్రపతిపాలన అక్కడి ప్రజలు "హర్షధ్వనులతో బాగుగా తీరాయి అని అనుకొనేట్టుచేసిందని దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ ఓమ్ మెహతా నేడు రాజ్యసభలో తెలిపారు.

తమిళనాడులో ఏ దుష్పరిణామాలేమీ జరగకుండా జరుగుతున్నాయి" ఒక డి.ఎం.కె. సభ్యుడుచేసిన ఆరోపణకు శ్రీ మెహతా అంగీకరిస్తూ, అలాటిదేమీ లేదని తాము' అని ఆయన అన్నారు.

తమిళనాడు ప్రజలు రాష్ట్రపతిపాలనను హర్షిస్తున్నారు. హోలుగాడున్నాపనేవారం వారిలో ఏర్పడింది. అవినీతి మొదలైన విషయాలపై విచారణలుచేయదలచినవారు ఆ విచారణలను దేశీయాంగమంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్ళడానికి అవకాశం వాటిని రెగుల పర్యవేక్షణచేయడానికి నేను మిందిన ఏకసభ్యకమిషనరు నియమించాము' అని ఆయన అన్నారు.

స్పష్టపరిచారు.

నగరంలో నేడు

సాయంత్రం 6 గంటలకు కళాసమితి రాష్ట్ర లలితకళా అకాడమీ, ఉత్తరప్రదేశ్ లలితకళా

...తల రిజర్వాయర్ ...పై మంత్రి వివరణ

...8 (సమాచార్)
...విషయంలో నన్ ...ప్రకటించిన తర్వా... రిజర్వాయర్ నిర్మా... జరుగుతుందని మధ్య... మంత్రి శ్రీ కే... నేడు నిజామాబాద్ జ... యంలో చెప్పారు.
...వ్యవసాయరావు (కాం)... సమాధానం చెబుతూ... పథకం పరిశీలనలో... దని తెలియజేశారు.
...సమాధానం చెబుతూ... పోచంపాడు ప్రాజెక్టుల... 28లక్షల విలువగల యంత్ర... ఉన్నట్లు చెప్పారు. వాటిలో... విలువగల సామగ్రి మాత్రమే... ందని, మిగిలినదానికి మరమ్మ... అవసరమని ఆయన అన్నారు.

కొల్లేరు అభివృద్ధి

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలమధ్య గల కొల్లేరు సరస్సు ప్రాంతాన్ని అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినదని మధ్యంతర మంత్రి శ్రీ డి. మునుస్వామి (శ్రీ బి. సూజీ క్యరావు (సిపిఎం)కు తెలిపారు. ఈ సరస్సులో చేపల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహాయాన్ని అర్థించినట్లు మంత్రి తెలియజేశారు. ప్రపంచబ్యాంకు ప్రతినిధి ఒకరు ఇటీవల ఈ ప్రాంతాన్ని సందర్శించినట్లు కూడా ఆయన చెప్పారు.

కొల్లేరు ప్రాంతం అభివృద్ధికి కృష్ణా జిల్లా పెదపుంగుడి 98 లక్షల 60వేల పెట్టుబడితో ఒక పథకాన్ని చేపట్టడం జరిగిందని, అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా పెదపుంగుడి 205 లక్షల పెట్టుబడితో ఒక పథకాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందని శ్రీ మునుస్వామి తెలిపారు.

కళాశాలల అభివృద్ధికి జిల్లా వారీ కమిటీలు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పథకం

తిరుపతి, ఫిబ్రవరి 6 (సమాచార్)
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పాలనా వ్యవహారాల విశేంద్రీకరణకు వివిధ చర్యలను గైకొంటున్నట్టు ఇటీవలే నియమితులైన రిజిస్ట్రార్ డాక్టర్ జె. శేషయ్య ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం పరిధిలోగల ప్రతిజిల్లాకు ఒక అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఆజిల్లాలో గల అనుబంధ కళాశాలల అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను తుతమిటీ పర్యవేక్షిస్తుందని ఆయన వివరించారు.

విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించి ఇదివరకే ఒక అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేయడం జరిగిందని ఆ యన పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఫిబ్రవరి 6 వ తేదీన జరగగలదని కూడా శ్రీ శేషయ్య ప్రకటించారు.

బొంబాయి వద్ద పెట్రోకెమికల్ పరిశ్రమలు

బొంబాయి, ఫిబ్రవరి 6 (సమాచార్)
బొంబాయి తీరజలాల్లో కనుగొన్న క్రమురు నిక్షేపాలను వినియోగించుకునే పెట్రో కెమికల్ పరిశ్రమల సముదాయాన్ని 15 వందల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తారని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ నిన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు. ఈ విషయమై పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయతో ఇటీవల ఆయన చర్చలు జరిపారు. ఈ పరిశ్రమలను ప్రస్తుతం సంకల్పించినట్లు నవసేవకు బదులుగా ఉరాన్ చేరువలో నెలకొల్పడం మంచిదని శ్రీ మాలవీయకు సూచించినట్లు శ్రీ చవాన్ చెప్పారు.

29న ఈలపాట రఘురామయ్య వర్ధంత్యుత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 6
హైదరాబాద్‌లో ఈ నెల 29వ తేదీన విఖ్యాత నటుడు స్వర్గీయ ఈలపాట రఘురామయ్య వర్ధంత్యుత్సవాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ విడతల రజనీకాంత్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు ఆసంట వెంకటరత్నంనాయుడుకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు సన్మానిస్తారు.

ఈ ఉత్సవం నిర్వహణకు ఒక కమిటీ ఏర్పడింది. శ్రీ ఎ. కృష్ణంరాజు కమిటీ అధ్యక్షుడు. శ్రీ పి.గోపీచంద్ ప్రధాన కార్యదర్శి. శ్రీ డి. కె. రావు కార్యదర్శి. శ్రీ వి.కృష్ణ, శ్రీ ఎస్ కే రమణరావు సహాయ కార్యదర్శులు.

రైళ్లలో మరింతగా ప్రయాణ సౌకర్యాల కల్పన అవసరత

అడ్వాంట్స్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)
కొద్దిమంది మెరుగైనవి ప్రయాణీకులకు మాత్రమే పరిమితమయ్యే రీతిలో రాజధాని ఎక్స్‌ప్రెస్ వంటి విలాసయుతమైన రైళ్ళను నడిపటం అవాంఛనీయం కానప్పటికీ, రైళ్లలో సామాన్య ప్రజలకుఅందుబాటులో ఉండే రైళ్ళ అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పేర్కొన్నది.

ప్రయాణీకులలో అధికభాగంగా ఉండే పేదవారికి రైళ్ళలో ప్రయాణం సుఖకరంగా సాగటానికి అవసరమైన సదుపాయాలు లేవని కమిటీ అభిప్రాయపడింది

రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు సంబంధించిన కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ నేడు లోక్‌సభకు తమ నివేదిక సమర్పిస్తూ పైవివరాలు తెలియజేశారు.

దుకాణం సిబ్బంది కనీస వేతనం

సలహాసంఘానికి వెంకటేశం విజ్ఞాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 6
ఆంధ్రప్రదేశ్ దుకాణం ఉద్యోగుల సమాన్య ప్రధానకార్యదర్శి శ్రీ డి. వెంకటేశం మొన్నరాష్ట్రకనీసపు వేతనాలసలహా సంఘం ముందు సాక్ష్యమిచ్చారు ప్రజల జీవనవ్యయ ప్రమాణం ఎక్కువకావడం వల్ల నేడు అది 50 శాతం పెరిగిపోవడం వల్ల దుకాణాలలోను, ఇతర వ్యాపార సంస్థలలోను పనిచేస్తున్న సిబ్బంది కనీసపు వేతనం పెంచాలని. ఇంతకుముందు ప్రభుత్వం నిర్ణయించవలసిన కనీసపు వేతనంపైన 50 శాతం పెంచాలనిఆయన కోరారు.

ఉద్యోగుల ప్రస్తుత ఆర్థికస్థితిగతులను గురించిన వివరాలను తూడి ఆయన సలహా సంఘానికి అందజేశారు. ఆయా సిబ్బందికి ఇళ్ళస్థలాలు కేటాయించడానికి సమాన్య సలహాసంఘానికి అందజేసింది. సమాన్య ఉపాధ్యక్షులు శ్రీ ముమ్మాడ్ అబ్బాసీ. వ్యవస్థాపకకార్యదర్శి శ్రీ మొహమ్మద్ ఇబ్రహీం, ఇతర గుమాస్తా నాయకులు సలహాసంఘానికి తమ అభిప్రాయాలు తెలియచేశారు.

అభ్యంతరకర వార్తల నిరోధం బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)
అభ్యంతరకరమైన వార్తల ప్రచురణ నిరోధానికి ఉద్దేశించినబిల్లును పార్లమెంట్ నిన్న ఆమోదించింది.

లోక్‌సభ ఇప్పటికే ఆమోదించిన ఈ బిల్లుకు రాజ్యసభ నేడు ఆ మోదముద్ర వేసింది.

ఇట్టి ప్రచురణలను నిరోధిస్తూ రాష్ట్రపతి లోగడ జారీచేసిన ఆర్డినెన్సును తిరస్కరించాలని కోరుతూ శ్రీకృష్ణకాంత్ (ఇం) మరోదుస్సరు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభఅంతకుముందుతోసిపుచ్చింది.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ పి. సి. శుక్లా సమాధానమిస్తూ ఈ చట్టం అమలులోఅరికొరుకు అక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్త వహించగలమని హామీ ఇచ్చారు.

9న బ్రహ్మానందరెడ్డి నగరం రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 6
దేశీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుంచి విమానంలో బయలుదేరి ఈనెల 9వ తేదీరాత్రి ఇక్కడికుచేరుతారు. ఆ మరునాడు ఉదయం ఇక్కడినుంచి రైలులో గుంటూరువెళ్లారు ఆయన గుంటూరులో జాతీయవాణిజ్యసంస్థ ఏర్పాటుచేసే సమావేశంలో ప్రసంగిస్తారు ఆయన ఈనెల 11వతేదీ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు గుంటూరునుండి రాజధాని బయలుదేరి సనివారపుపేట ఎ 2 అక్కడ కె. ఆర్. ఆర్. కళాశాల వార్షికోత్సవ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆయన ఆరోజు రాత్రికే గుంటూరు తిరిగి వచ్చి అక్కడి నుండి రాజధాని బయలుదేరి వెళ్తారు. కేంద్ర మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజయవాడ నుండి రైలులో బయలుదేరి ఈ నెల 12వ తేదీ ఆదివారం 6 గంటల 30 నిమిషాలకు సికింద్రాబాద్ చేరుకొని ఒక గంట తర్వాత 7 గంటల 30 నిమిషాలకు ఇక్కడి నుండి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

అడిక్‌మెట్ బస్తీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యాదగిరి

అడిక్‌మెట్ బస్తీ అభివృద్ధి కమిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6
అడిక్‌మెట్ బస్తీ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా శ్రీ వి. యాదగిరి, సహాధ్యక్షులుగా శ్రీ పి. లక్ష్మీనారాయణ, శ్రీ నవాబ్ సింగ్, శ్రీ ఎం. చిన్నసరసింహ ఇటీవల ఎన్నికయారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి శ్రీ పి. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

యంగ్ మెన్స్ అసోసియేషన్

అడిక్‌మెంట్ యంగ్ మెన్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీ వి. ఎస్. కృష్ణ. ఉపాధ్యక్షునిగా శ్రీ జి. ఎల్లయ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా శ్రీ సి. గోపాల్, ఆర్థికశీలింగ్ కార్యదర్శిగా శ్రీ జి. విశ్వనాథ్, కోశాధికారిగా శ్రీ పి. రాములు, కార్యదర్శిగా శ్రీ ఎస్. బాలకృష్ణ ఎన్నికయారు.

ప్రత్యామ్నాయ ఉపాధికల్పనకై గీతపనివారి విజ్ఞాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 6
మద్యపాన నిషేధం రానున్న దృష్ట్యా కల్లుగీత పారిశ్రామికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని హాకా భవనంలో రాష్ట్రగౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో కోరారు. ఈ సభకు మూడు వేలమందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సభను ప్రారంభిస్తూ వంశపారంపర్యంగా వస్తున్న కల్లు విక్రయవృత్తిని మానేసి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూసుకోవడానికి తమ సంసిద్ధతను ప్రకటించిన కల్లుగీతపారిశ్రామికులను అభినందించారు వీరికి పునరావాస సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.

పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. వెంకటేశం, ఆంధ్రపత్రిక సంపాదకుడు శ్రీ మలిక్ మహమ్మద్ అలీఖాన్, విధానపరిషత్ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ యాదవ్ శ్రీమతి రాజమణిదేవి రాష్ట్రగౌడసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. పున్నయ్యగౌడ్ శ్రీ దయానందగౌడ్, శ్రీ లక్ష్మీనారాయణగౌడ్ శ్రీ జి. నారాయణరావు గౌడ్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ శంకరగౌడ వందనసమర్పణ చేశారు.

సారనాథ్‌లో థాయ్ బౌద్ధ విగ్రహ ప్రతిష్ఠ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (సమాచార్)
నిలుచున్న భంగిమలో ఉన్న 300కిలో గ్రాముల బరువుగల కాంస్య బుద్ధ విగ్రహాన్ని ఈ నెల 10వ తేదీన థాయ్‌లాండ్ నుంచి తీసుకొని వస్తారు. దీనిని సారనాథ్‌లోకి భారత-థాయ్ సాంస్కృతిక సంస్థలో స్థాపిస్తారు.



వివాహం

ఆంధ్రభూమి దినపత్రికలో వర్కింగ్ జర్నలిస్టు శ్రీ కె. టి. సూర్యప్రకాశ్ శ్రీ మదుపై మెడిసిన్ కనిష్ఠపుత్రిక చిలుకూరి ఉషారాణి వివాహం 6 వ తేదీ శుక్రవారంనాడు ఉదయం 8-30 గంటలకు ఇక్కడ లాలాగూడాలో పౌర్ణమి గెస్ట్ హౌస్‌లో వైభవంగా జరిగింది.

వివాహాలు — విందులు — జన్మదినవేడుకలు
సమావేశాలు-ఇతర సమావేశాలు లేక ఏ ఇతర శుభకార్య సందర్భములలో మీ అతిథులకు రుచికరమైన క్రీమీగా వుండే ప్రముఖమైన జాయ్ ఐస్ క్రీమ్స్ తో ఆనందింప జేయండి !
సంప్రదించండి ఫోను : 37158
JOY ICE-CREAMS
జాయ్ ఐస్ క్రీమ్స్
5-3-381/1. బషీర్ బాగ్
న్యూ ఎం. ఎల్. ఎ. క్వార్టర్ల వద్ద, హైదరాబాద్
మీ విందును తొలగించుకొనుటకు మీ ఆర్డర్లను 2 రోజుల ముందుగా బుక్ చేసుకోండి !
(B.A.P.)

VIMAL
రంగు రంగుల స్వప్నాలు
విమల్ వారి
రకరకాల బట్టలు
విమల్ వారి ప్రత్యేక షోరూమ్
• శ్రీతిరుమల
క్లాక్ టవర్ దగ్గర, జగిత్యాల్
• ప్రశాంత్
బస్ స్టాండ్ ఎదురుగా, నిర్మల్
నేడే మా షోరూమ్ సందర్శించండి. అన్ని రకాలు చూసి మీకు నచ్చినవి ఎంచుకోండి.
ఆదివారం శెలవు
Ship: 2 RT 43 75 TFL

ఆకాశవాణి

అదివారం 8-2-1976
శక 1897 మాఘ 19

హైదరాబాద్-ఎ

ప్రసారము - 1
ఉ॥ 6.00 వందేమాతరం. 6.02 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సుప్రభాతాలు 6.45 బొలాంపసులు 6.55 కొత్తపాట 7.15 జానపద గేయాలు 7.30 స్తుతిమాల 7.45 చిత్రసీమ 8.25 జిల్లాసమాచార లేఖ 8.30 వి. లలిత. 9.00 నాటకం 9.30 నగరబాణి 9.45 తమాషాపుపాట 9.50 చిత్రసీమ 10.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

ప్రసారము. 2
మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 వి. లలిత. 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రసీమ 1.20 పాడి-పంట 1.30 రంగవల్లి 2.10 బాల వినోదం 3.00 రామరాజ్యానికి 4.00 ప్రసారసమాప్తి.

ప్రసారము - 3
సా॥ 5.30 లలిత సంగీతం 5.45 సంగీత సాహిత్య సౌరభం 6.25 స్థానిక ప్రకటనలు 6.30 (గ్రామసీమలు 6.55 మాటా-మంతి 7.15 ఇల్లు వాకిలి 7.35 ఈనాటి విషయం 8.00 మీరుకోరిన పాటలు 8.45 వాద్యగోష్ఠి 9.30 హరికథ (విజయవాడ నుంచి) 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ప్రసారము - 1
ఉ॥ 6.30 వందేమాతరం. మంగళధ్వని, కార్యక్రమవివరణ 6.40 తత్వాల అల్లా తేరేనామ్ 9.05 మిలిఖాస్ ఐదాలియా 9.30 బ్యాండ్ కేలిడో 10.00 జె.వి.ఎస్. రావు: గానం 11.00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2
మ॥ 1.45 వాద్య సంగీత 2.00 పిల్లిగానే 2.20 పూలపుడియా 2.30 బహిస్తాంకేలిడో 3.02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3
సా॥ 3.05 సుస్వరం 3.35సుగంధంగీత్ 9.00 కాత్రీయ సంగీత్ 9.30 నైరంగ్ 10.30 ప్రసారి సమాప్తి.

యువవాణి

ఉ॥7.00 కార్యక్రమ వివరణ. వాద్య సంగీతం 7.05 కర్ణాటక సంగీతం 7.50 పిల్లపాటలు. 8.30 ఫిల్మ్‌గానే గట్టే.
సా॥ 5.30 కదంబకార్యక్రమం ఉర్దూ 6.10 హిందూస్థానీ సంగీతం 6.25 పాశ్చాత్య సంగీతం 7.05 నాటిక.

విజయవాడ

ప్రసారము - 1
ఉ॥ 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని: 6.45 మా కిముకావలి 6.50 బొలాంపసులు 7.15 జానపద గేయాలు 7.30 చెప్పకుండా 7.35 సుబద్ధ సంగీతం 7.45 మధురిమ.

ప్రసారము - 2
మ॥ 1.00 మధుమంజరి 1.10 వాతావరణ సూచన(1.2 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - 3
సా॥ 5.30 గిరిజనుల కార్యక్రమం గిరిజనుల పాటలు, జానపద గేయాలు 6.15 స్థానిక ప్రకటనలు. ప్రసార విశేషాలు. వాతావరణం లలిత సంగీతం 6.45 చిత్రరంజని 6.55 ఉషా కాంతులు 8.00 ఆకాశాన్ని అంటుతున్న ధరలు కృత్రిమమూలాలు-చర్చ 8.15 మనోరంజని శ్రోతలు కోరిన పాటలు 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.
(మిగతా కార్యక్రమాలు హైదరాబాదువలె)

కడప

ప్రసారము - 1
ఉ॥ 6.00 వందేమాతరం. 6.02 సుప్రభాతం. కార్యక్రమ వివరణ 6.40 సుప్రభాతాలు 7.45 చిత్రాంజలి 8.30 చిత్రమంజరి 9.50 లయవిన్యాసం: ఎమ్. శ్రీనివాసులు: వేణువు.

ప్రసారము - 2
మ॥ 12.05 చిత్రలహరి 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 సంగీతామృతం:

ప్రసారము - 3
సా॥ 5.45 లలిత సంగీతం 6.25 స్థానిక ప్రకటనలు 6.30 పల్లెపాటలు 6.54 వాతావరణం 8.00 రాగరంజని
(మిగతాకార్యక్రమాలు హైదరాబాద్ వలె)

ప్రగడ కోటయ్యకు సన్మానం

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 (సమాచార్)
చేనేత పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికుల సంక్షేమానికై కృషిచేయడానికి రాష్ట్రప్రభుత్వం కంకణం కట్టుకున్నదని రాష్ట్ర మునిసిపల్ పాలన శాఖ మంత్రి శ్రీ వల్లా సుబ్బారాయుడు నిన్న ఇక్కడ అన్నారు. అఖిల భారత చేనేత కార్మికుల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్యకు సన్మానించినసందర్భంగా మాట్లాడుతూ ఆయన పై విధంగాఅన్నారు. శ్రీ కోటయ్య గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల పరిశీలన చేసిన కార్మికుల సమస్యాపరిష్కారానికి పరిశ్రమపడుతూనే వున్నారు. ఆయన స్థానిక ప్రజాప్రతినిధిగా, కార్మిక నాయకుడుగా పనిచేశారని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

రేపల్లెలో

రేపల్లెలో శ్రీ ఎన్. జి. రంగా అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ప్రగడ కోటయ్యను ఘనంగా సన్మానించారు. అన్నాచుల చలపతిరావు "సువర్ణాంజలి" సన్మాన పత్రం సమర్పించారు. కాంతారావు వీరరాఘవయ్య వస్త్రాలు బహూకరించారు.

UPSC No. 6
APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:
1. Two Dy Legislative Counsels, Legislative Deptt. Law Min. (Posts temp. likely to continue) (1 post resvd for ST).
Pay: Rs 1500-60-1800-100-2000 (Revised). Age: Between 35 & 45 yrs on 8.3.76 in case of qualified Legal Practitioners. For others, no age limit will apply. EQ: A person who has been a Member of a State Judicial Service for a period of not less than 10 yrs. Or A person who has held a superior post in the Legal Deptt of a State for a period of not less than 10 yrs. Or A person who is a Central Govt servant who has had exp in legal affairs for not less than 10 yrs. Or A qualified Legal Practitioner i.e. (i) a person who is an advocate or a pleader who has practised as such for 10 yrs, or (ii) a person who is an attorney of the High Court of Bombay or Calcutta who has practised as such for 8 yrs. (Preference will be given to a person with exp in legislative drafting).
2. One Asstt Dir of Trg (Electronics), DGE & T, Labour Min. (Post temp, likely to continue indef).
Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 40 yrs. EQ: (i) Deg in Telecoms/Elect Communications/Electronics Engg. (ii) 5 yrs exp in the field of Telecoms/Electronics subsequent to Graduation in supervisory capacity in a workshop or factory or concern of repute engaged in production or in teaching in recog tech instn. (iii) Admin exp.
3. One Dy Dir (Designs), Office of Textile Commissioner, Bombay, Commerce Min. (Post pmt, apptt on temp basis).
Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Deg or Dip in Fine or Applied Art. (ii) 5 yrs trg & exp in textile designing or in printing. Or 5 yrs exp in teaching painting.
4. One Export Promotion Offcr, Education & S.W. Min. (Post temp, likely to continue indef).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: Master's deg pref in Economics/Maths/Statistics Commerce. 5 yrs exp in supervisory capacity. 3 yrs of which shd be in the field of export promotion of books.
